జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దినపత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 25-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 465 పేజీలు: 4 వెల : రూ.7

# శోభాయమానంగా..!



**-కన్నులపండువగా**

**కొత్తమ్మ తల్లి శోభాయాత్ర**

**-భక్తజనసంద్రమైన కోటబొమ్మాళి**

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 24(వార్త):** కొత్తమ్మ తల్లి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన శోభాయాత్ర భక్తులకు కనువిందు చేసింది. కొత్తపేట కూడలి నుంచి కోట బొమ్మాళి వరకు అంగరంగ వైభవంగా సాగింది. కళాకారుల నృత్యాలు, గ్రామీణ సాంస్కృతిక కళలు అందరినీ అలరిం చాయి. శోభాయాత్రకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సతీమణి కింజరాపు విజయ మాధవి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ విజయ ఢంకా మోగించారు. పచ్చ జెండా ఊపి లాంఛ నంగా ప్రారంభించారు.



సూర్యరథం, సింహాచలం రథం, అన్నవరం రథం యాత్ర నాదస్వరం, డోలు, మంగళ వాయి ద్యాలతో కాశయాత్ర, కోలాటం, దాండియా, పెద్దపాడు డప్పు లు, థింసా డాన్స్, జముకుల పాట, కొమ్ము డాన్స్, ఒడిస్సా డప్పు డాన్సు, కేరళ డ్రమ్స్, చెక్కభజన, పులి వేషాలు, కర్ర సాము, మహిళల డబ్బు డ్యాన్స్, పెద్ద బొమ్మల డ్యాన్స్, గుర్రాల డ్యాన్స్, పురుషుల డప్పు డ్యాన్స్, కాళీమాత డ్యాన్స్, బిందిల డ్యాన్స్, లేడీస్ తీన్మార్ వంటి సాంస్కృతిక, గ్రామీణ కళల నడుమ శోభాయాత్ర భక్తులకు కన్నులపండువగా అల రించింది. భక్త జనులు శోభాయాత్రలో కేరింతలతో ఉల్లాసంగా పాల్గొని భక్తిపారవశ్యంలో ఆనంద అనుభూతిని పొందారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సతీ సమేతంగా కొత్తమ్మ తల్లిని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు మంత్రోత్సవా లతో ఆశీస్సులు అందించారు. తీర్థ ప్రసాదాలను అందజే శారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్ , ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కె.గోవిందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, అధికారులు, కళాభిమానులు తది తరులు పాల్గొన్నారు.

# గిరిజనానికి పండగొచ్చింది!

**-గ్రామాల్లో కొనసాగుతున్న ఆచారం**

**-చెట్లకు, అమ్మవార్లకు మొక్కులు**

**-సంబరాలు చేసుకుంటున్న గిరిపుత్రులు**

**మందస, సెప్టెంబరు 24(వార్త):** గిరిజన పల్లెకు పండగొచ్చింది.. ఎన్నో తరాలుగా కొనసాగుతున్న ఆచారాలను అడవిబిడ్డలు సంస్కృతి, సంప్రదాయాలతో జరుపుకొంటున్నారు. పాండవులు తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై దాచి ఉంచగా.. శరన్నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా జమ్మిచెట్లు వద్ద ఆయుధపూజ కూడా జరుపుకొంటున్నారు. నిత్యం కొండలు, కోనల్లో తిరిగే తమకు ఎటువంటి అపాయం జరుగుకుండా ఉండేం దుకు గ్రామదేవత, అమ్మవార్లు, చెట్లుకు పూజలు జరుపుతున్నారు. వివిధ పేర్లతో చెట్ల వద్ద అమ్మవార్లకు ధూప, దీప, నైవేధ్యాలు సమర్పించుకుంటున్నారు. మేళ, తాళాలతో, డప్పులు, బాజాలతో నృత్యాలు చేస్తూ.. దసరా పూజలు చేస్తున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. క్రూర మృగాలు, అడవిజంతువుల నుంచి దేవుడే రక్షణ కల్పించాలని,



జీవన విధానంలో ఎటువంటి అన్యాయం, అపాయం జరగకుండా దుర్గామాత రూపంలో ఉన్న అమ్మవారు కాపాడాలని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కుటుంబా లతో సహా ఆలయాల వద్ద థింసా నృత్యాలను సంస్కృతి, సంప్రదాయాలను మేళవిస్తూ.. దసరా పండ గను జరుపుకొంటున్నారు. కొయ్యడూరు ప్రాంతంలో గిరిజనులు సవరమ్మతల్లి పూజలు చేస్తున్నారు. వివిధ గిరిజన గ్రామాల్లో వివిధ పేర్లతో పిలవబడే అమ్మ వారులను గిరిజనులు భక్తి, శ్రద్ధలతో పూజలు జరుపు కొంటున్నారు. ఆయా కార్యక్రమాలో గిరిజన సంఘాల నాయకులు బోయాడు, గణేశ్, రామారావు, ప్రశాంత్, చిరంజీవి, ఆనంద్, ప్రసాద్, రవికుమార్ పాల్గొన్నారు.





# బిడిమిలో వెల్లివిరిసిన సంప్రదాయం

**-విద్యార్థుల ముందస్తు దసరా సంబరాలు**

**-సహపంక్తి భోజనాలతో ఐక్యత**



**మందస, సెప్టెంబరు 24(వార్త):** సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో ఉద్దానంలో ఇంకా అవి సజీవంగానే కనిపిస్తున్నాయి. కళలు, ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్ద పీట వేసే ఈ ప్రాంతంలో ముందస్తు దసరా సంబరాలు ప్రజలకు కనువిందు చేశాయి. సహపంక్తి భోజనాలతో చిన్నారులు ఐక మత్యం చూపించారు. రాంపురం పంచాయతీ బిడిమి గ్రామంలో ఈ కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ముందస్తు దసరా సంబరాలలో భాగంగా అంతరించి పోతున్న పండుగను పాఠశాల ఉపాధ్యాయుడు సార భాస్కరరావు, గ్రామస్తుల సహకారంతో అలనాటి సంప్రదాయాన్ని మళ్లీ ఈతరం విద్యార్థులకు పరిచయం చేశారు. రంగు రంగుల బాణాలతో.. తంగేడు పూలతో.. దసరా పాటలతో బిడిమి గ్రామంలో దసరా ముందే వచ్చిందని కళ్ళకు కట్టినట్టు వివరించారు. బిడిమి గ్రామంలో ధనుస్సులతో విద్యార్థుల చేసిన సందడిని చూసి తల్లిదండ్రులు, వృద్ధులు వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులతో కలిసి దసరా పాటలు పాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జుత్తు కూర్మారావు, జుత్తు అమ్మినాయుడు, రత్నాల భీమారావు, గ్రామ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఈ కార్యక్రమాన్ని ఆచారంగా నిర్వహిస్తున్న భాస్కరరావుని గ్రామస్తులందరూ అభినందించారు.




జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక





## వనిత మండలం వంతెనకు మోక్షమెప్పుడో..?

**పోలాకి, సెప్టెంబరు 24(వార్త):** పోలాకి, గార మండలాల నడుమ వంశధార నదిపై నిర్మిస్తున్న వంతెన పనులు నిలిచిపోయాయి. తీరప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు 2018లో రూ.72 కోట్లతో అప్పటి నేటి టీడీపీ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 17 పిల్లర్ల నిర్మాణం కూడా పూర్తయింది. నేటికీ ఏడు సంవత్సరాలకు పైగా అయినా ఈ పనులు ముందుకు సాగకపోవడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో పోలీసుల అతి

### -వెనుదిరిగిన బంధువులు

### -బోసిపోయిన రెండోరోజు జాతర





**కోటబొమ్మాళి, సెప్టెంబరు 24(వార్త):** కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిద్దామని అనుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్విప్నిల్ దినకర్ పుండ్కర్లతో పాటు అన్నిశాఖల అధికారులు, గ్రామ పెద్దల ఆశలను బందోబస్తుకు వచ్చిన పోలీసులు నిరాశ చేశారు. బుధవారం తనకు తెలిసిన ప్రజా ప్రతినిధులను ఆలయంలోపలకు విడిచి పెట్టాలని స్వయాన ఆలయ ధర్మకర్తల మండల ఛైర్మన్ కోరాడ గోవింద్ ఆలయ ముఖద్వారం వద్ద నున్న పోలీస్ అధికారి, పోలీసులు కోరగా వారు నిరాకరించారు. నేను ఈ ఆలయ ఛైర్మన్ను అని చెప్పినా నువ్వు ఎవ్వరివైనా మాకేంటి మీ వద్ద నీ విఐపీ పాస్ ఉంటేనే ఈ ద్వారం గుండా విడిచిపెట్టడం జరుగుతుందని మాకు మా పై అధికారులు అలానే చెప్పారని ఆయనపై అక్కడ ఉన్న పోలీస్ అధికారి, పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. దీంతో చేసేందిలేక ఆయన నిరాశగా వెనుతిరిగారు. అలాగే గ్రామానికి చెందిన ఆడపిల్లలు, బంధువులు తమ కన్నవారింటికి మంగళవారం సాయంత్రం, బుధవారం ఉదయం వచ్చిన వారికి వాహనాలు లోపలికి పంపించకపోవడంతో వారు తమ బంధువులతో చెప్పించినా పోలీసులు నిరాకరించటంతో వారు వెనుతిరిగారు. దీంతో ఎంతో ఘనంగా జరగాల్సిన ఉత్సవాలు బుధవారం భక్తులు రాలేక బోసిపోయింది. గతంలో మంగళవారం రోజంతా, బుధవారం సాయంత్రం వరకు లోపలకు వాహనాలు పంపించేవారని, ఈ యేడాది మాత్రం మంగళవారం ఉదయం నుంచే వాహనాలు నిలిపివేయటంతో జంక్షనుంచి సుమారు 3 కిలోమీటర్లు నడలేక అమ్మతల్లికి తరువాత దర్శించ ఎకోవచ్చునని పలువురు భక్తులు పేర్కొన్నారు. దీంతో గ్రామానికి రావాల్సి బంధువులు రాకపోవడంతో రెండు రోజు ఉత్సవాలు బోసిపోయాయి. ఇప్పటి వరకు 99 ఏళ్లుగా జరుగుతున్న ఉత్సవాలకు బందోబస్తుగా 300 మంది పోలీసులను నియమించగా ఈ యేడాది మాత్రం 800లకు పైగా నియమించటంతో పోలీసులు ఓవరేక్షన్ బాగా పెరిగిపోయిందని భక్తులు వాపోతున్నారు. కాగా ఆలయ గర్భ గుడి వద్ద విధులు నిర్వహిస్తున్న ఓ పోలీస్ అధికారి పాదరక్షకలు ధరించి విధులు నిర్వహిస్తుండటంతో చూసిన భక్తులు నివ్వెరపోయారు. వందేళ్లల్లో అమ్మవారి సన్నిదికి పాదరక్షలు ధరించి రావడం ఇదే మొదటిసారియని, ఎప్పుడు ఈ పరిస్థితి లేదని, నిన్న చిన్నపాటి వర్షానికే ఉత్సవాలకు ఏర్పాటుచేసిన భారీ కటౌట్లు అమ్మవారికి కోపం రావడంతో కూలిపోయిందని, ప్రజలను తన బిడ్డలుగా భావించటం వల్లనే ఎవ్వరికీ నష్టం లేకుండా అమ్మవారు చూసిందని, ప్రతీ చోట ప్రజలనోట వినిపిస్తుంది. ఇలాంటి వారిపై జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# కామ్రేడ్ చంద్రమ్మ వర్ధంతి సభను విజయవంతం చేయండి



**పలాస, సెప్టెంబరు 24(వార్త):** శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ టికేఆర్ కళ్యాణ మండపంలో ఉదయం 10గంటలకు జరగనున్న స్మారక సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ప్రజలకు పిలుపునిచ్చారు . కామ్రేడ్ పైలా చంద్రమ్మ 2020 సెప్టెంబరు 23న అనారోగ్యంతో కరోనాకు గురై అమరత్వం చెందారని వారు తెలిపారు. బాలల సంఘము నుండి మొదలుకొని ఆరు దశాబ్దాల పైబడిన కాలం విరామం లేకుండా పోరాడిన యోధురాలు చంద్రమ్మని తెలిపారు. 13 సంవత్సరాల జైలు జీవితాన్ని చంద్రమ్మ అనుభవించారనీ విప్లవమే ఆశగా శ్వాసగా జీవించారని అన్నారు. కామ్రేడ్ చంద్రమ్మ చివరి వరకూ ప్రజల కోసం పని చేశారని తెలిపారు. శ్రీకాకుళంలో ఉద్యమాలు స్తబ్దతకు గురైన తర్వాత పోరాటాలు గోదావరిలోయకి విస్తరించాయనీ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారత విప్లవోద్యమం కొనసాగుతుందని ప్రకాష్, మాధవ్ వివరించారు. విప్లవోద్యమంలో అమరులైన అమరులను స్మరించుకోవడం అంటే వారి ఆశయ సాధనకు రంకితమవ్వడమేనని అన్నారు. మోదీ హయాంలో లక్షలాది మంది రైతులు అప్పులతో ఆత్మహత్యలను చేసుకుంటున్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. ఈ దేశాన్ని ఫాసిస్టు పాలకులు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు. హిందూ రాష్ట్రంగా మార్చాలని చూస్తున్నారు. సోమనాథన్ కమిషన్ సిఫారసులను మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. 130వ రాజ్యాంగ సవరణను తీసుకువచ్చి నేరాస్తులను శిక్షించే చట్టంలాగ పైన కనబడినా దాని అసలు లక్ష్యం రాష్ట్ర హక్కులను కాదని కేంద్రం బలంగా తయారవ్వడానికి రాష్ట్రాల హక్కులను హరించడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయనీ ఈ విధానాలకు వ్యతిరేకంగా చంద్రమ్మ లాంటి అమరుల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటనా పోరాటాలు సాగాలన్నారు. అందుకు చంద్రమ్మ స్మారక సభ ఎంతగానో దోహదపడుతుందని, ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఏఐకెయంఎస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మామిడి భీమారావు , అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు , సోమేశ్వరరావు , పలు ప్రజా సంఘాల నాయకులు వంకల పాపయ్య, రాపాక మాధవరావు, బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరరావు, జె. అప్పయ్య, గర్తం కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

**పలాస, సెప్టెంబరు 24(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి 4 ( పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టిసిపేషన్) యొక్క ఉద్దేశ్యము 2047 సంవత్సరానికి పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలియజేశారు. బుధవారం పలాస మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సచివాలయం కార్యదర్శులకు పి4 మున్సిపల్ లెవెల్ శిక్షణా కార్యక్రమాన్ని కమిషనర్ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పురపాలక సంఘం పరిధిలో 989 బంగారు కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని అందుకు గాను సచివాలయం స్థాయి ఉద్యోగులందరూ మార్గదర్శకులకు, బంగారు కుటుంబాలకు వారిధిగా ఉండి గుర్తించిన బంగారు కుటుంబాల వారు పేదరికం నుండి బయటకు వచ్చేటట్లుగా అందరూ బాధ్యత వహించి చిత్తశుద్ధితో పనిచేయాలని కమిషనర్ తెలియజేశారు. ఒక బంగారు కుటుంబానికి సుమారు 5గురు మార్గదర్శకులను కూడా దత్తత తీసుకునే విధంగా అనగా ఆర్థిక, ఆర్థికేతర మార్గదర్శకులను కూడా గుర్తించాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, అన్ని సచివాలయంల కార్యదర్శులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులు హాజరయ్యారు.






# అదనపు భవనాలను నిర్మించాలి

**పలాస, సెప్టెంబరు 24(వార్త):** ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయడం కూటమి ప్రభుత్వ భాద్యతని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సర్వ శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ను శాసనసభలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

వజ్రపుకొత్తూరు మండలంలోని అనంతగిరి, మందస మండలంలోని డిమిరియా పాఠశాలల్లో అదనపు భవనాలను నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్, ఈ అంశమై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాస్ రెడ్డి పదవి ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా ఆయనని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలియజేశారు.



## కొన్నా వీధిలో స్వచ్ఛభారత్

**శ్రీకాకుళం, సెప్టెంబరు 24(వార్త):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని భీమేశ్వరస్వామి దేవస్థానం కొన్నా వీధిలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు సభ్యుడు పొన్నాడ సంజీవరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంగా మహేష్, శవ్వాన ఉమామహేశ్వరి, బిర్లంగి ఉమామహేశ్వరరావు, గాంధీ, సిరిపురపు వెంకటేష్, కోరాడ అప్పలరాజు, శవ్వాన వెంకటేశ్వరరావు, సోమేష్, లలిత, శ్రీరామ్మూర్తి, రాజులు, ఆశిరమ్మ, చింతాడ భూషణరావు, కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పొన్నాడ సంజీవరావు పాల్గొన్నారు.

## హరిపురం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్



**మందస, సెప్టెంబరు 24(వార్త):** హరిపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో 10, 11, 12 తరగతులలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్, ఐటీ ట్రేడ్స్ లలో పది రోజుల పాటు ఇంటర్న్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభమయ్యింది. దీనిలో భాగంగా హరిపురంలో వివిధ ఎలక్ట్రికల్ రిపేర్ షాప్స్, ఎలక్ట్రానిక్ షాప్స్, సచివాలయాలు, కంప్యూటర్ నైపుణ్యం సెంటర్ లకు చెందిన యజమానులు విద్యార్థులకు ఎలక్ట్రికల్, కంప్యూటర్ నైపుణ్యం మీద అవగహహన కల్పిస్తున్నారు. కార్యక్రమంఒకేషనల్ ట్రైనర్స్ టి.శ్రవణ్ కుమార్, పి.సురేష్ పర్యవేక్షణలో జరిగింది. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమానికి అవకాశం కల్పించిన హరిపురం పట్టణ జడ్పీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడైన బి.గోపిచంద్, ఇంచార్జ్ సాంబమూర్తి, రమణకు, గైడ్ చేస్తున్న ఒకేషనల్ కోఆర్డినేటర్ తిరుపతి రావు, శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కుంకుమ పూజలు



**వీరఘట్టం, సెప్టెంబరు 24(వార్త):** వీరఘట్టంలో ప్రముఖ యజ్ఞకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజీ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నుండి ప్రారంభమైన దసరా ఉత్సవాల్లో భాగంగా కుంకుమ పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం నుండి బ్యాచిల వారిగా మహిళలను విడదీసి ఆలయం ఆవరణలో ప్రత్యేకంగా కుంకుమ పూజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ కుంకుమ పూజలకు వీరఘట్టం మండలం తో పాటు వంగర, జియ్యమ్మవలస, గరుగుబిల్లి తదితర మండలాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దుర్గమ్మ తల్లికి ఎంతో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో భవాని దీక్షలు

**వీరఘట్టం, సెప్టెంబరు 24(వార్త):** దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మండలంలోని కిమ్మి సన్నిధానంలో భవాని దీక్షలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు బుధవారం నాటికి మూడో రోజులో భాగంగా అన్నపూర్ణాదేవి రూపంలో తల్లి కి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భవానీ భక్తులు విచ్చేసి ఈ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మాన్యువల్ పద్ధతిలోనే డీఎస్సీ అభ్యర్థులకు ప్లేసులు కేటాయించాలి

**ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 24(వార్త):** డీఎస్సీ 2025 అభ్యర్థులకు మాన్యూవల్ కౌన్సిలింగ్ ద్వారా ప్లేసులు కేటాయించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.

2025 బదిలీల్లో జిల్లాల్లో పని చేస్తున్న టీచర్లందరూ మాన్యువల్ కౌన్సిలింగ్లో బదిలీలు జరిగిన ఎస్జీటీలు మినహా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా కౌన్సిలింగ్ జరిగిన స్కూల్ అసిస్టెంట్ లందరూ ఆన్లైన్ కౌన్సిలింగ్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని ఎలాంటి ముందుస్తు సమాచారం ఇవ్వకుండా క్లస్టరు వేకెన్సీ లు గురించి పూర్తి సమాచారం ఇవ్వకుండా అప్పటి అధికారులు వెబ్ కౌన్సిలింగ్ పేరిట దూరం ప్లేస్లు కేటాయించారన్నారు. దీంతో వారు ఇప్పటికీ ఆవేదన చెందుతూనే ఉన్నారని కాబట్టి డీఎస్సీ 2025 అభ్యర్థులందరికీ మాన్యువల్ పద్ధతిలోనే ప్లేసులు కేటాయించాలని కోరారు.



## రాజులు కుటుంబానికి పరామర్శ

**మందస, సెప్టెంబరు 24(వార్త):** పితాతొలి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతాడ రాజులు ఇటీవల మరణించారు. రాజులు స్వర్గీయ మజ్జి తులసీదాసు, మజ్జి శారద ముఖ్య అనుచరులలో ఒకరు కావడంతో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, సాబకోట మాజీ సర్పంచ్ మద్దిల రామారావు, పితాతొలి మాజీ సర్పంచ్ బాడ జగన్నాయకులు తదితరులు చింతాడ రాజులు పరామర్శించి, ఓదార్చారు. రాజులు మరణించిన వరకు కాంగ్రెస్ వాదిగా జీవించారన్నారు. పార్టీలో ఆయన చేసిన సేవలు గుర్తుకు తెచ్చుకుని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉక్కపోతతో మహిళకు అస్వస్థత



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 24(వార్త):** కొత్తమ్మతలి దర్శిణానికి వచ్చిన ఓ మహిళ బుధవారం ఉదయం పెట్టిన ఉక్కపోతతో అస్వస్తతకు గురై కళ్లుతిరిగి పడిపోయి ఒదిన సమీపంలో ఉన్నవైద్య శిభిరంలో ఉన్న డాక్టర్ వరుణ్ అమెకు వెంటనే ప్రధమ చికిత్స అందించారు. అయినా అ మహిళ సహాలోకి రాకపోవడంతో స్థానిక ప్రభుత్వ అసుపత్రికి 108 సహాయంతో పంపించారు. ప్రస్తుతం అమె స్పృహలో లేదని, అమెకు మెలువవస్తే తప్ప అమె వివరాలు తెలియవని వైద్యులు తెలిపారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న ప్రముఖులు



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 24(వార్త):** కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా రెండవరోజు బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల జనసేన ఇన్చార్జీలు కణితి కిరణ్ కుమార్, బలగ ప్రవీణ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ధర్మకర ల మండలి ఛైర్మన్ కోరాడ గోవింద్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్కరించి ప్రసాదం పంపిణీ చేశారు. వీరితో పాటు జిల్లా జనసేన నాయకులు పల్లి కోటేశ్వరరావు, పాగోటి అనిత్ తదితరులు ఉన్నారు. అలాగే ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి తల్లిదండ్రులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రాదాయం ప్రకారం వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్కరించి ప్రసాధం పంపిణీ చేశారు.

## 17 లక్షలతో శ్మశానానికి రోడ్డు



**జలుమూరు, సెప్టెంబరు 24(వార్త):** బొడ్డపాడు శ్మశానము నాకు రోడ్డు మార్గం ఎనర్జీ ఎస్ 17 లక్షల నిధులతో వేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ అంపోలు తిరుపతి రావు తెలిపారు. బద్రి రోడ్డు ( ఆర్ అండ్ బి ) నుండి శ్మశాన వాటిక వరకు 480 అడుగులు పొడవు, వెడల్పు పది అడుగులు తో రోడ్డు వేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన ధవలేశ్వర స్వామి కాలనీకు పంచాయితీ నిధులతో రోడ్డును వేస్తున్నట్లు తెలిపారు. 150 మీటర్లు పొడవునా 1,80,000 పంచాయతీ నిధులతో వేస్తున్నట్లు తెలిపారు.

## ఫకీరుపేటలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 24(వార్త):** ఫకీరు పేట ట్రై యాంగిల్ జంక్షన్ లో దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గత 28 ఏళ్ళు గా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్టేషన్ రోడ్డు చిన్న దేవర వీధి చక్రపాణి వీధి ల ఆవరణలో ఘనంగా ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పూజా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ విశేష పూజలు హారతులు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. కుంకుమ పూజలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ తెలిపింది.



# జూన్ నాటికి టిడ్కో ఇళ్లు : కమిషనర్




**పలాస, సెప్టెంబరు 24(వార్త):** టిడ్కో ఇళ్లు జూన్ నాటికి అందజేసే ఆలోచనలో ఉన్నామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం స్థానిక పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో అంగీకారం, 2025 కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పీఎంఏవై 2.0 ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం గురించి అంగీకార పోస్టర్లతో మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ పథకం కింద ప్రభుత్వం రూ. 1,50,000 లు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేస్తుందని తెలియజేశారు. పట్టణాలలో 2 సెంట్లు భూమి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు భూమి మంజూరు చేయడం జరుగుతుందని, స్థానికంగా స్థలం లభ్యం కానట్లయితే ప్రభుత్వం వారే స్థలమును కొని ఇస్తారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఇల్లు లేని పట్టణ పేద ప్రజలు అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. గతంలో టిడ్కో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు జూన్ 2026 సరికి ఇండ్లను పూర్తి చేసి అందిస్తామని కమిషనర్ నడిపేన రామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సి ఎల్ టి సి సి.హెచ్. మల్లేశ్వరరావు, ఏపీ టిడ్కో సీట్టీసీ జగన్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖగపతికి ఘన సన్మానం



**మందస, సెప్టెంబరు 24(వార్త):** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కీలు ఖగపతికి బేతాళపురం గ్రామంలో ఘన సన్మానం జరిగింది. మందస మండలంలోని భేతాళపురం గ్రామానికి చెందిన కీలు ఖగపతి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంచే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఈఓ ఎస్.యాదయ్య చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఖగపతి అందుకున్నారు. బేతాళపురం ఆయన వచ్చిన సందర్భంగా మందస మండల ఉద్దానం ఉపాధ్యాయ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఖగపతికి తమకు విద్య బోధించిన ఉపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయ మిత్రులు, అభిమానులు, గ్రామ పెద్దలు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉద్దానం తీరప్రాంతం మారుమూల భేతాళపురం గ్రామంలో అణగారిన బీసీ కులం నుంచి ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన కీలు ఖగపతి ఉపాధ్యాయ వృత్తిలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మా గ్రామానికి చాలా గర్వకారణమన్నారు. జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఉద్దానం ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, ఏ.పి.టి.ఎఫ్ మండల కార్యదర్శి క్రరి సుందర్ రావు, గ్రామకమిటీ కార్యదర్శి మడియా రుషి, సీనియర్ అధ్యాపకుడు బత్తిని ఉమాపతి, జుత్తు రామారావు, కీలు తవిటయ్య, బత్తిని లక్ష్మణ్, జుత్తు నారాయణ, గుంటు యువరాజ్, బైపల్లి మోహన్, ఉద్దానం ఉపాధ్యాయ ఐక్య వేదిక సభ్యులు దున్న రామారావు, పెద్దింటి భీమారావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా..ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**పలాస, సెప్టెంబరు 24(వార్త):** ఉల్లాసంగా ఉత్సాహంగా ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల,లో ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి అధ్యక్షత నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను సందడే సందడి చేస్తూ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాలలో జరిగే అన్ని రకాల సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, తమ ప్రతిభను చాటుకోవాలని ఆమె సూచించారు. ఈ వేడుకలలో భాగంగా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య వేడుకలు కనువిందు చేసి ఆ కొట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌కి నివారణ ఒక్కటే మార్గం




**పలాస, సెప్టెంబరు 24(వార్త):** ఎయిడ్స్ వ్యాధికి మందులేదు నివారణ ఒకటే మార్గమని పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. పాపినాయుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం లో భాగంగా బుధవారం పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో ఎల్ ఈ డి తెరపై. హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్.పాపినాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, తద్వారా హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టవచ్చని, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని, యువత అసురక్షిత లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో విధిగా కండోమ్ క్రమ పద్ధతిలో వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఐసిటిసి కౌన్సిలర్ బగాతి. శ్రీకాంత్ నిర్వహించగా హెడ్నర్స్ ఉమామహేశ్వరి, టెక్నీషియన్లు శివ ప్రసాద్, నల్ల రాజీ, ఢిల్లీ రావు, శోభారాణి, టిబి సూపర్వైజర్ కోటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్స్ ఉదయ్ కుమార్, భాస్కర్ , ఫిజియోథెరపిస్ట్ మనోజ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్ర ఘంట అవతారంలో స్వేచ్ఛావతి

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 24(వార్త):** గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారు నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా చంద్ర ఘంట ఆకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.జగన్నాథ స్వామి దేవస్థానంలో కొలువుతీరివున్న మహాలక్ష్మి దేవి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం అభిషేకం, అలంకరణ, ఉభయవేళల్లో కుంకుమార్చన, లలిత, విష్ణు సహస్రనామ పారాయణ, వేద పారాయణ, అఖండ జ్యోతి పూజలు అర్చకులు పద్మకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను ప్రముఖ వ్యాపార వేత్త వెచ్చా కేశవరావు ప్రారంభించారు. 2వ తేదీ సాయంత్రం పట్టాభిషేకం, రాత్రి జమ్మిచెట్టు పూజ, అఖండజ్యోతుల ఉద్వాసన తో ఉత్సవాలు ముగుస్తాయని. ఆలయ మేనేజర్ బెండి రామారావు చెప్పారు . జగన్నాథ సేవాదళం ప్రతినిధి కాళ్ల శ్రీనివాసరావు భక్తులకు అవసరమైన సేవాకార్యక్రమాలు చేపట్టారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బెజవాడ కనకదుర్గను దర్శించుకున్న శిరీష



**పలాస, సెప్టెంబరు 24(వార్త):** బెజవాడ కనకదుర్గను బుధవారం బుధవారం దర్శించుకున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష. ఎమ్మెల్యే ప్రార్థన చేస్తూ అన్నపూర్ణా దేవి అమ్మవారు పూజిస్తే ఆయురారోగ్యాలతోపాటు అష్టఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల్లో అపార నమ్మకం..సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం,అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఆది భిక్షువైన ఈశ్వరునికి భిక్షపెట్టిన అమ్మ అన్నపూర్ణాదేవి. కావున ఈ తల్లిని స్మరించుకోవడం వల్ల మేధాశక్తి వృద్ధిచెందడంతో పాటు మధుర భాషణం, సమయస్ఫూర్తి, బుద్ధి, వాక్ సిద్ధి, ఐశ్వర్యం, సంపద

# రెండో వైద్యుడు ఫార్మసిస్ట్

### -నేడు వరల్డ్ ఫార్మసిస్ట్ డే

**సంతబొమ్మాళి, సెప్టెంబరు 24(వార్త):** ప్రస్తుత రోజులలో ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ నానా పాట్లు పడుతుంటారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో ప్రజలు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఏ చిన్నపాటి రోగమొచ్చినా వెంటనే మెడిసిన్స్ తీసుకుంటారు. మన ఆరోగ్యంలో మెడిసిన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. అలాంటి మెడిసిన్లు ఫార్మసిస్టులే అందిస్తారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 25న వరల్డ్ ఫార్మసిస్ట్ డే గా ఘనంగా జరుపుకుంటారు. ఫార్మసిస్ట్ మన ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎలాంటి పాత్ర పోషిస్తారో, వైద్య ప్రపంచంలో ఫార్మసిస్టులు ప్రజలను అర్థం చేసుకునేందుకు ఎలాంటి కార్యకలాపాలు చేపడుతారో తెలుసుకుందాం. ప్రతి ఒక్క ఫార్మసిస్టు ఇప్పుడు రెండో వైద్యుడుగా గుర్తించబడతాడు. అతను రోగులకు కావలసిన మందులను ఏ రోగికి ఎంత మోతాదులో మెడిసిన్ కావాలో నిర్ధారిస్తాడు. మందుల వల్ల దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. ప్రపంచంలోని ప్రతి ఒక్క రోగికి అందరికీ సురక్షితమైన సమర్థవంతైన మందులు అందించేందుకు అనుక్షణం ఆరాటపడతారు అందుకే ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం ఫార్మసిస్టులకు ప్రత్యేక రోజుగా నిలిచిపోతుంది. ఫార్మసిస్టులు కూడా సంప్రదాయంగా అచ్చం వైద్యుడిలాగే తెల్లటి కోటు ధరించి మందులు పంపిణీ చేసే ఆరోగ్య సంరక్షణ నిప్పుడిలా వారిని భావించవచ్చు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరు ఫార్మసిస్టులకు వారి ప్రోత్సాహాలకు ప్రతి ఒక్కరి జీవితంలో వారి ప్రతిభావంతమైన పాత్రకు ధన్యవాదాలు తెలుపుదాం.

### సమాజం ఫార్మసిస్టులకు రుణపడి ఉంది..



సృష్టిలో ఉండే జనుల ఆరోగ్యంగా బ్రతకడానికి మందులు, వ్యాక్సిన్ రూపంగా సృష్టిస్తున్న బ్రహ్మలు ఫార్మసిస్టులే. కోవిడ్ మహమ్మారి నుంచి జనులను రక్షించే దేవుళ్లు కూడా ఫార్మసిస్టులే. ఇండియన్ ఫార్మకోపియా బ్రిటిష్ ఫార్మకోపియా యునైటెడ్ ఫార్మకోపియా అనే గ్రంథాల నుంచి వివిధ ఔషధాలను జతపరిచి అవి మానవ మనుగడకు దోహదపడే కోర్సులే ఫార్మసీ చదువులు. మనదేశంలో కొంతకాలం అణగదొక్కబడుతూ వచ్చి చివరకు కోవిడ్ వ్యాక్సిన్ రూపంలో వారి ఉనికిని చాటి చేసింది. వారికి సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుంది.

-రేజేటి సుబ్రహ్మణ్యం, ఫార్మసిస్ట్
గోవిందపురం పీహెచ్‌సీ

### మెడిసిన్ తయారీలో కీలక పాత్ర ..



సృష్టికి మూలం బ్రహ్మ అయితే ఆ సృష్టిలో ఉండే జనుల ఆరోగ్యంగా బ్రతకడానికి మందుల రూపంగా, వ్యాక్సిన్ రూపంగా సృష్టిస్తున్న బ్రహ్మలు ఫార్మసిస్టులే. కోవిడ్ మహమ్మారి నుండి జనులను రక్షించే దేవుళ్ళు కూడా ఫార్మసిస్టులే. నవ జాతి శిశువులను వ్యాధి భారీ నుంచి తప్పించుకోవడానికి వారికి ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాక్సిన్ రూపంలో కనుగొన్నది కూడా ఫార్మసిస్టులే. వారికి సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుంది.

-డాక్టర్ వాహిని ప్రియాంక,
వైద్యాధికారిణి,
గోవిందపురం పీహెచ్‌సీ

### ఆరోగ్య సంరక్షణలో కీలకం



రోగికి ప్రాణం పోసి బతికించేది డాక్టర్లు అయితే వారి వాడే మందులకు ప్రాణం పోసేది ఫార్మసిస్టులే. వీరికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెంచాలి. వృత్తిపరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వాలు నిర్వహించాలి. మారుతున్న పరిస్థితులు అనుకూలంగా ఫార్మసిస్టులకు ప్రభుత్వం ప్రత్యేకమైన భృతిని కల్పించాలి లేదా ప్రభుత్వమే మెడికల్ షాపులు నడిపించి ఆ షాపుల్లో విద్యార్హత గల వారు నియమించాలి.

-బోనెల గోపాల్
రాష్ట్ర ఉపాధ్యక్షుడు,
ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్,.

## అలరించిన భక్తి రంజని



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 24(వార్త):** గ్రామ దేవత స్వేచ్ఛ వతి అమ్మవారి దసరా నవరాత్రి మహోత్సవాలలో రెండవ రోజు సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా వెంకటేశ్వర భక్తి రంజని కార్యక్రమం వీనులకు విందుగా సాగింది. శ్రావ్యంగా ఆలపించిన అమ్మవారి భక్తి పాటలు అన్నమయ్య సంకీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. గాత్రంపై చిన్నా గురు స్వామి అనపాన మణి కుమారి కీబోర్డుపై హేమంత్ కుమార్ బాడిత్య తబలాపై నిత్యానంద్ బాడిత్య సహకారాన్ని అందించారు. కళాకారులకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరకభద్ర పంచాయతీలో వైద్య శిబిరం



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 24(వార్త):** అరకభద్ర పంచాయతీ లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎంపిపి బోర పుష్ప, ఎంపీటీసీ సాడి,కాంచనమ్మ ,పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ధర్మారావు. డాక్టర్ కళ్యాణి పాల్గొన్నారు. ఈదుపురం గ్రామపంచాయతీలో 'స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్తు ప్రసాద్ యాదవ్, జడ్పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపిపి వివేకానంద రెడ్డి, యూత్ లీడర్ హంగర్ బెహరా, మాజీ ఉపసర్పంచ్ బోనామాలి బెహేరా తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 24(వార్త):** జేఏసీ పిలుపుమేరకు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ఎంపీడీవో కార్యాలయం ఏవో రామారావు కి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమైన సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ఉద్యోగులు విన్నవించారు. సీఎం 2047 విజన్ పట్ల తామంతా సిద్ధంగా ఉన్నామని తమసహాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు. తమకు రావాల్సిన బకాయిలు, నోషనల్ ఇంక్రిమెంట్స్, ఇవ్వాలని కోరారు. మరి ముఖ్యంగా డోర్ టు డోర్ సర్వీసెస్ రద్దుచేసి ఉద్యోగస్తులకు సహకరించాలని కోరారు. అలానే పారదర్శక బదిలీలు, అన్ని డిపార్ట్మెంట్లకు జాబ్ చార్ట్ క్రియేట్ చేసి, ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సచివాలయం ఉద్యోగుల కోఆర్డినేటర్ పొల్లయి అశోక్, సళ్ళ ప్రవీణ్, జోగమ్మ, ఉమా, పందిరి రమేష్ ,శేషారావు, శారద పాడి. నిర్మల,ఉప్పిలి జయమ్మ, కె కామేశ్వరరావు పాల్గొన్నారు.

## బడగలకు ఘన నివాళి

**పలాస, సెప్టెంబరు 24(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో రిటైర్డ్ ఎంఈఓ బడగల నరసింహమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో వైయస్సార్ పార్టీ నాయకులు డబ్బీరు నాగభూషణం, కౌన్సిలర్ సవర సోమేశ్, వల్లభ వైకుంఠ రావు తదితరులు పాల్గొన్నారు.






## నరసన్నపేటలో మెగా వైద్య శిబిరం

**నరసన్నపేట, సెప్టెంబరు 24(వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. స్వస్త్ నారి సుశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మహిళా ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాకివలస వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నిర్వహించాలి



**సారవకోట, సెప్టెంబరు 24(వార్త):** అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ నిర్వహించాలని సారవకోట ఐసీడీఎస్ సీడీపీఓ వంశీ ప్రియ సూచించారు. బుధవారం సారవకోట మండలం అంగూరు అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాలు, లబ్ధిదారుల నమోదు, పౌష్టికాహారం సరఫరా తదితర విషయాలను పరిశీలించారు. ప్రీ స్కూల్లో ఆట పాటలతో కూడిన విద్య అందించాలన్నారు.

## 'సమతా సైనిక్ దళ్' ఆవిర్భావ దినోత్సవం




**నరసన్నపేట, సెప్టెంబరు 24(వార్త):** నరసన్నపేట పట్టణంలో బండివీధిలో సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఈ సమతా సైనిక్ దళ్ ఏర్పాటు చేశారని ఏపీ విద్య మౌలిక వసతులు కార్పొరేషన్ డైరెక్టర్ యం.జె.బాబు అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా సమతా సైనిక్ అధ్యక్షుడు రామారావు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలు వినియోగించుకోవాలి

**జలుమూరు, సెప్టెంబరు 24(వార్త):** పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి ఫ్రెడరిక్ తెలిపారు. బుధవారం ఉదయం జలుమూరు మండలం దొంపాకలో వ్యాధి నివారణ టీకాలు పశువులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇప్పటివరకు ఎనిమిది వందలకు పైగా పశువులకు టీకాలు అందజేశామన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546